## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell:9247819181, 8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త


ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    ఆదివారం 21 జులై 2024    పేజీలు : 4 వేల : రూ.2

## రష్యాతో యుద్ధాన్ని ముగిస్తాను..
## జెలెన్స్కీ ట్రంప్ హామీ



**మన వార్త** చర్చల ద్వారా రష్యాతో జరుగుతున్న ఘర్షణ ఆగేలా చూస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ డొనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు.తమ మధ్య మంచి సంభాషణ జరిగిందని వెల్లడించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. "జెలెన్స్కీ, నేను ఫోన్‌లో మాట్లాడుకున్నాం. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సు విజయవంతమైనందుకు ఆయన నాకు అభినందనలు తెలిపారు. అలాగే నాపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు" అని తెలిపారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే జనవరిలో అధికారం చేపట్టకముందే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ వెల్లడించారు. 2022లో తాను అధికారంలో ఉండి ఉంటే, అసలు ఈ యుద్ధం జరిగేది కాదన్నారు. చర్చల ద్వారా యుద్ధాలను ముగించి, శాంతిని తీసుకువస్తానని తెలిపారు. జెలెన్స్కీ కూడా ఈ ఫోన్‌కాల్ గురించి పోస్టు పెట్టారు. రష్యా ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా అందిస్తోన్న సహకారంపై కృతజ్ఞతతో ఉంటామన్నారు. అయితే తమ నగరాలపై రష్యా దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. శాంతి చర్చలకు తాము సుముఖంగా ఉన్నామని తెలిపారు.

## సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు



**మన వార్త** తెలంగాణలోని అన్ని జిల్లాలో సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటకు ప్రతిపాదనలు రూపొందించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ ముఖ్య కారదర్శి బుర్రా వెంకటేశం, ఇతర అధికారులతో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీచేశారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ ప్లే స్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు.గ్రామాల నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా ఏర్పాట్లు చేయాలనీ , మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన ప్రణాళికలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు అధికారులు కష్టపడి పని చేయాలన్నారు. అందుకు విద్యావేత్తల విలువైన సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలన్నీ ఒకే చోట ఉండేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం వేగంగా చేపట్టాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో సుమారు 20 ఎకరాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు.పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కమిటీని ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. కమిటీలో సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి నోడల్ అధికారిగా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 49 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఈ ఏడాది ఎనిమిది పాఠశాలల పనులు ప్రారంభానికి సిద్ధమని తెలిపారు. మరో 31 పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించాలని, మిగిలిన 10 పాఠశాలలకు కోసం భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు
## వెంటనే చెల్లించాలి..



**మన వార్త** ప్రభుత్వ ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట కలెక్టరేట్‌కు వచ్చిన ఆయనకు ప్రభుత్వ ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఏడు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి అద్దె కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, పీఎఫ్ డబ్బులు కూడా జమ కావడం లేదని తెలిపారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని తప్పుడు ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ చిరు ఉద్యోగుల వెతలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలకు పరిష్కారం చూపాలని, 7 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్టు హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఎస్సారెస్పీ ఎగువ ప్రాంతం నుంచి
## ప్రాజెక్టులోకి వరద నీరు



**మన వార్త** ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పిలవబడుతున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరుగుతుంది.ప్రాజెక్టు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 1091 అడుగులు కాగా, 80.5 టీఎంసీలు. శనివారం ఉదయం 6 గంటల వరకు ప్రాజెక్టులో 1066.30 అడుగుల నీటిమట్టం, 17.662 టీఎంసీల సామర్థ్యంతో ఉంది. గతేడాది ఇదే సమయానికి నీటి నిలువ 1072.90 అడుగులతో 28.541 టిఎంసిల సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు నుండి ప్రతిరోజూ రైతుల సాగునీటి అవసరాల కోసం సరస్వతీ కెనాల్ ద్వారా 10 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు.ప్రజల తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ పథకంలో భాగంగా కోరుట్ల, జగిత్యాల్‌లకు 61 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆదిలాబాద్, నిర్మల్ ప్రాంతాలకు 63 క్యూసెక్కులు, ఆర్మూర్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాలకు 107 క్యూసెక్కుల నీటిని అధికారులు ప్రతిరోజు విడుదల చేస్తున్నారు. ఈ నెల ఒకటి నుండి శనివారం ఉదయం 6 గంటల వరకు ఎస్సారెస్పీ ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి 12.163 టీఎంసీల నీరు చేరగా, గడిచిన 20 రోజుల్లో ప్రజల తాగునీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా, సాగునీటి అవసరాలకు సరస్వతీ కెనాల్ ద్వారా 2.021 క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. నీటి విడుదల ఇంకా కొనసాగుతున్నట్లు వారు చెబుతున్నారు. ప్రతిరోజూ సగటున 18275 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఎస్సారెస్పీలోకి వచ్చి చేరుతోందన్నారు. గతేడాదితో పోలిస్తే ఈయేడు తగ్గిన వర్షాల కారణంగా ఇన్ ఫ్లో తక్కువ స్థాయిలో కొనసాగుతోంది. మహారాష్ట్రలో ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు బాగా కురిస్తేనే ప్రాజక్టులోకి వరద పోటెత్తి నీటి నిలువ భారీగా పెరిగే అవకాశాలున్నాయి. ఎస్సారెస్పీ పరిధిలో సాగు చేస్తున్న రైతులు కూడా అదే ఆశతో ఎదురు చూస్తున్నారు.

## తెలంగాణలో కుండపోత వర్షం...




**మన వార్త** భాగ్యనగరంలో కుండపోత వర్షం కురుస్తోంది. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు భాగ్యనగరవాసులు అల్లాడిపోతున్నారు. ఉదయం స్కూళ్లకు, ఆఫీసులకు వెళ్లేవారు వర్షం కారణంగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో భాగ్యనగరానికి వాతవారణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, రాయదుర్గంలో వర్షం కురుస్తోంది. మెహిదీపట్నం, షేక్ పేట్, టోలిచౌకి పరిసర ప్రాంతాల్లో ఎడతెరపిలేకుండా వర్షం పడుతోంది. మాసబ్ ట్యాంక్, నాంపల్లి గోషామహల్‌లో, బేగంపేట్ , సికింద్రాబాద్, మల్కాజిగిరి, కంటోన్మెంట్‌లో ప్రాంతాల్లో వర్ష ప్రభావం ఉంది. వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలంటూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే 040- 2111111 టోల్ ఫ్రీ నెంబర్లను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేశారు. సీఎస్ ఆదేశాలు ఇవే మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా వర్షం కుమ్మేస్తోంది. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. జూలై 20, 21 తేదీలలో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ , ఉత్తర తెలంగాణాలోని 11 జిల్లాలలో ఈనెల 20 , 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం,కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన విషయాన్ని సీఎస్.. కలెక్టర్లకు గుర్తుచేశారు. ఈ 11 జిల్లాల కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని సీఎస్ శాంతికుమారి వెల్లడించారు.

## వైభవంగా సింహగిరి ప్రదక్షిణ..
## భక్త సముద్రంగా మారిన సింహాచలం



**మన వార్త** సింహాచలం వరాహలక్ష్మీ నరసింహస్వామి గిరి ప్రదక్షిణ వైభవోపేతంగా కొనసాగుతోంది. సింహాచలం తొలి పావంచా దగ్గర కొబ్బరికాయ కొట్టిన భక్తులు.. అక్కడి నుంచి అడవివరం, పెదగదిలి, చినగదిలి, హనుమంతువాక, విశాలాక్షి నగర్ అప్పుఘర్, సీతమ్మధార, నరసింహ నగర్, మాధవధార, ఎన్ఏడీ, గోపాలపట్నం, ప్రహ్లాదపురం, గోశాల మీదుగా మళ్లీ తొలి మెట్టు వరకు 32 కి.మీ మేర భక్తులు గిరిప్రదక్షిణ చేస్తున్నారు.'సింహ గిరి' ప్రదక్షిణ సాగే మార్గంలో ప్రతి 500 మీటర్లకు ఒక కౌంటర్ ద్వారా భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు చేశారు. అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించి పరిశీలిస్తున్నారు. ఏటా ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని చతుర్దశినాడు సింహాచలం గిరి ప్రదక్షిణ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా నుంచి వచ్చిన లక్షలాది మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. పౌర్ణమి సందర్భంగా ఆదివారం వేకువజామున సింహాద్రి నాథుడికి తుది విడత చందనం సమర్పిస్తారు.

## బస్సు షెల్టర్‌ని పట్టించుకోని అధికారులు



**కొత్తగూడెం ,జూలై 20 (మన వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఖమ్మం మెయిన్ రోడ్డు జాతీయ రహదారి ప్రక్కన రేకులు లేని బస్సు షెల్టర్ ఎన్నో ఏళ్లుగా ఎంతో కాలం వరకు ఆ బస్ షెల్టర్ ప్రయాణికులకు బాటసారులకు ముసలివారికి ప్రతి ఒక్కరికి వర్షం పడినప్పుడు గాలివాన వచ్చినప్పుడు ఎన్నో రకాలుగా ప్రతి ఒక్కరూ సేద తీరడానికి ఆ బస్ షెల్టర్ ఉపయోగపడేది గత కొంతకాలంగా అసలు అక్కడ ప్రజలకు ఉపయోగపడే బస్టాండ్ రేకులులేకపోవడం ప్రజలకు ఉపయోగపడకపోవడం బాధాకరమని వారి నోట వీరి నోట అనుకుంటున్నట్టు సమాచారం ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే బస్ షెల్టర్ ను అందుబాటులోకి తీసుకువస్తే రోడ్డు పక్కన నిలబడాల్సిన పరిస్థితి ముసలివారికి గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పెద్దలకు ప్రతి ఒక్కరికి ఉండదని పలువురు మేధావులు విద్యావంతులు ప్రజలు ఈ విషయమై అక్కడ ఇక్కడ మాట్లాడుకుంటున్నారని సమాచారం ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యను గుర్తించి బస్ షెల్టర్ ను అందుబాటులోకి తీసుకు వస్తారని కొత్తగూడెం ప్రజలు కోరుకుంటున్నారు.

## పాత ఇల్లు కూలగొట్టారు పారిశుద్ధ్యం పట్టించుకోవటం లేదు



**కొత్తగూడెం ,జూలై 20 (మన వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం సుజాతనగర్ గ్రామపంచాయతీ పట్టించుకోని పారిశుద్ధ్య పనులు గత కొద్ది నెలలక్రితం గ్రామపంచాయతీ వారు పాత ఇల్లును కూల్చివేయటం జరిగింది అవే ఇళ్లల్లో చెత్త చెదారం పెరిగ దగ్గర్లో ఉన్న మా ఇంట్లోకి వెళ్లాలంటే భయం భయంగా ఉంటుంది వర్షం వచ్చిందంటే నరకం కనబడుతుందిఇళ్లల్లోకి పాములు తేళ్లు జొరబడుతున్నాయి. ఎన్నిసార్లు చెప్పిన బీజింగ్ పౌడర్ దోమల మందు కొట్టడం లేదు దీని గురించి సొంత ఇంటి వారిని అడిగితే మాకు సంబంధం లేదు పంచాయతీ ఆఫీసులో చెప్పండి అంటున్నారు మా గురించి పట్టించుకునేవారు లేరు దయచేసి చెత్తాచెదారాన్ని అధికారులు నాయకులు స్పందించి శు భ్రపరచాలని ప్రజలు కోరుకుంటున్నారు

## భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చిన గోదావరి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 20 ( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి జిల్లా. భద్రాచలం దగ్గర గోదావరి ఉగ్రరూపం దాల్చింది తెలంగాణతోపాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తాళి పేరు డ్యాం 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీరుని గోదావరిలోకి వదిలారు భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ గ్రామాల్లోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి మధ్యాహ్నము రెండు గంటలకు భద్రాచలం వద్ద 33.5 అడుగులకి నీటిమట్టం చేరుకుంది ఈ వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు ఇప్పటికే రామాలయం స్నానాల ఘాట్ నీట మునిగింది పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది వరద ఉధృతి నేపథ్యంలో ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు43 అడుగులు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు

## ఎమ్మెల్యే మాణిక్ రావును పరామర్శించిన హరీష్ రావు



**జహీరాబాద్, జులై20 (మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే మాణిక్ రావును మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ బెవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీ ప్రసాద్ లు ఆసుపత్రికి వెళ్లి మాణిక్ రావును పరామర్శించినట్లు క్యాంపు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి హరీష్ రావు వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల తో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారన్నారు.

## పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం

- **లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**
- **సీఎం, కి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు**
- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హాసన్ పర్తి, జులై 20(మన వార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్ )** రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హాసన్ పర్తి ఎంపీడీవో ఆఫీస్ పక్కన ఉన్న ట్రైనింగ్ సెంటర్ లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హసన్ పర్తి మరియు డివిజన్ల పరిధిలో అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 80 మంది బాధితులకు మంజూరైన 28 లక్షల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతు ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి దే అని అన్నారు. అలాగే ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరామ్ నరసింహారెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, కార్పొరేటర్ లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆకారపు రాజు, కొడెపాక నరేష్, గట్టు వెంకటేష్ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



**-తాసిల్దార్ విజయ...**

**జమ్మికుంట, జూలై 20( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్షపాతం ఎక్కువగా నమోదు కావడం తో జమ్మికుంట మండల గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు,కార్మికులు, యువకులు బావుల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట తహసిల్దార్ విజయ కోరారు.జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలో మానేరు పరివాహక ప్రాంతం ఉన్నందువలన వరద నీరు ఎక్కువగా వస్తుందని సూచించారు. ఈ వర్షాలు ఇంకా మూడు రోజులు వుంటాయని వాతావరణ శాఖ తెలిపిందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల కాపరులు, గొర్ల కాపరులు నీటిమట్టన్ని అవగాహన చేసుకుని వారు ఆయా ప్రాంతాల్లో సంచరించాలని, మత్స్యకారులు చెరువులో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా కరెంటు స్తంభాల వద్ద కూడా వాహనాలు నిలుపరాదని, స్తంభాలను తాకరాదని తెలిపారు. పాత గృహాలు, గుణ పెంకుటిల్లు వర్షాలకు నాని కూలిపోయే ప్రమాదాలు వున్నాయని, వర్షాలు కురిసే సమయంలో అలాంటి గృహాలలో ప్రజలు ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండాలని కోరారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవ వేడుకలు




**వేములవాడ జూలై 20 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** శ్రీ సరస్వతీ శిశు మందిర్ వేములవాడ లో గురు పౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు తమ ఉపన్యాసాలు, కవితలు, నాటిక ద్వారా గురువు యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ వేడుకలో పాఠశాల పూర్వఆచార్య చంద్రగిరి దాశరథి ని పాఠశాల యాజమాన్యం మరియు ఆచార్యులు మాతాజీల బృందం ఘనంగా సన్మానించారు.వేడుకలకు విచ్చేసిన పాఠశాల కమిటీ సమితి సభ్యులు గురువు యొక్క ప్రాముఖ్యత ని విధ్యార్థులకు సవివరంగా తెలిపారు.సన్మాన గ్రహీత దాశరథి ఆచార్య మాట్లాడుతూ "విశ్వానికి జ్ఞానం ని అందించిన వ్యక్తి, వేదాలను నాలుగు భాగాలు గా విభజించి సరళీకృతం చేసిన మహర్షి వేద వ్యాసుల వారి జన్మదినమైన ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజుని గురు పౌర్ణమి గా ప్రపంచమంతా జరుపుకుంటుందని, వేదవ్యాసుడు వారు వేదాలనే కాకుండా అష్టాదశ పురాణాలు, ఉపనిషత్తులు, మహా భారతం, భాగవతము, భగవద్గీత లను మనకందించారని , విశ్వ మానవాళి కి సంబంధించిన ప్రతీ జ్ఞాన సంపద ఈ గ్రంథాల్లో ఉంటుందని, అందుకే ఇంత గొప్ప జ్ఞాన సంపద మనకందించిన వ్యాసమహర్షి పుట్టిన రోజు ని గురుపౌర్ణమి గా జరుపుకుంటామని తెలుపుతూ శిష్యులు తమ జీవితాల్లో విశిష్ట స్థానం లోకి చేరుకున్నప్పుడే గురువు కి నిజమైన గురు పూజోత్సవం అని శిశు మందిరాలలో చదువుకొని ఈరోజు మంచి స్థాయిలో ఉన్న బండి సంజయ్ , హరీష్ రావు లను ఉదాహరించారు.కాగా ఈ వేడుకల్లో విద్యార్థులు వారి వారి తరగతి ఆచార్యులను చిరు సత్కారం చేసి తమ ప్రేమాభిమానాలు చాటారు.ఈ వేడుకల్లో పాఠశాల సమితి, కమిటీ సభ్యులు గర్శకుర్తి వెంకటేశ్వర్లు , నమిలికొండ నరహరి,గంప రమేష్ మరియు పాఠశాల ఆచార్యులు మాతాజీలు విద్యార్థిని విద్యార్థులు , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అలరించిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చిన్నారుల బోనాల మహోత్సవ వేడుక



**వేములవాడ జూలై 20 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 20/07/2024 శనివారం రోజున తెలంగాణ సాంప్రదాయ పండగ బోనాలు చాలా ఘనంగా మరియు ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమలో శ్రీసన్నిధి వేంకటకృష్ణ మాట్లాడుతూ తెలంగాణలోని ఒక ముఖ్యమైన సాంస్కృతిక కార్యక్రమం అయిన బోనాల పండుగ మరియు గ్రామ దేవత అయిన బద్ది పోచమ్మ కి అంకితం చేయబడింది మరియు సమాజ శ్రేయస్సు కోసం ఆమె ఆశీర్వాదం కోసం నృత్య నైవేద్యాలతో జరుపుతారు అని వెల్లడించారు ఇక్కడ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, ప్రార్థనలు చేసి, సాంప్రదాయ బోనాలు ఆచరించారు. జానపద సంగీత ధ్వనులు మరియు సాంప్రదాయ వంటకాల సువాసనలతో వాతావరణం ఉత్సాహంగా ఉంది అని ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్ అన్నారు. విద్యార్థులు కోలాటం,జానపద పాటలు మరియు అలంకరించిన కుండలు (బోనాలు) వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పడమే కాకుండా విద్యార్థుల్లో మన సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి.ఈ వేడుకల్లో విద్యార్థులు బోనాల విశిష్టతను, మత సామరస్యం, ఐక్యతను పెంపొందించడంలో దాని పాత్ర గురించి తెలుసుకున్నారు. ఈ ఉత్సవం విద్యార్థులకు వారి మూలాలతో అనుసంధానం అవ్వడానికి మరియు మన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం మరియు ప్రోత్సహించడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పించింది.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారుల సమీక్ష...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 20 (మన వారితో ప్రతినిధి )** కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసిన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వారితోపాటు ఈ సమావేశంలో.ఆర్డీవో మధు, డి ఎం%డ% హెచ్ ఓ భాస్కర్ నాయక్, డీఈవో వెంకటేశ్వర చారి, కొత్తగూడెం డి.ఎస్.పి రెహమాన్, ఎలక్ట్రిసిటీ డి ఈ నందయ్య, ఆర్ అండ్ బి డి ఈ వెంకటేశ్వరరావు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి,పాల్గొన్నారు అధికారులతో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, వాతావరణంలో జరిగిన మార్పులు వలన కొత్తగూడెం నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడవలసిన బాధ్యత తమపై ఉందని, ఎలక్ట్రిసిటీ, మెడికల్, శానిటేషన్, ఆర్ అండ్ బి,సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండాలని అదేవిధంగా పోలీస్ శాఖ మరియు ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కునేటువంటి సమస్యలపై పూర్తి సమాచారాన్ని వారికి అందించాలని ఒక్క ఫోన్ కాల్తో మేల్కొని ఆ సమస్యను పరిష్కారం అయ్యేంతవరకు ఫాలోఅప్ చేయాలని, పట్టణ మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షాకాలం ప్రభావం విష జ్వరాలు మరియు డెంగ్యూ ఇతర జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉంటూ చూసుకోవాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు, కింది స్థాయి నుంచి ప్రతి అధికారి సమన్వయంతో పని చేసుకుంటూ పోవాలని వారు ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో, ఐదు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు,ఇరిగేషన్,పంచాయితీ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

## వర్షాల దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**-ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ .**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 20 (మనవార్త ప్రతినిధి)** అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపినందున భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ గారు సూచించారు.మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు.గ్రామాలలో పాత ఇండ్లు,గుడిసెలు, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, గ్రామాలలో పెద్దలు తమ పిల్లలను,వాగుల వద్దకి వెళ్లకుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని బీఆర్ఎస్ సుజాత నగరం మండలపార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి,గోరువెచ్చనినీటిని తాగండి, నిల్వ ఉంచిన నీటిని ఉపయోగించకండి అని తెలిపారు.సీజన్ వ్యాధులు సోకకుండా చూసుకోండి.ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలు తో జాగ్రత్త వుండాలని, కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు అని తెలిపారు...

## చంద్రకళ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ



**గజ్వేల్ జులై 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ప్రభుత్వ పాఠశాలలో శనివారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్స్, వాటర్ బాటిల్స్,ఇంగ్లీష్ డిక్షనరీ లు అందజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ లక్ష్మణ్ మాట్లాడుతూ తలకొక్కుల చంద్రకళ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సేవ చేయడంలో తృప్తి కలుగుతుంది అని అన్నారు అలాగే విద్యార్థులు చిన్న నాటి నుండే విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ దుర్గా ప్రసాద్,కార్యదర్శి మధు సూదన్,అధ్యాపకులు, విద్యార్థినిలు ,తదితరులు పాల్గొన్నారు

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్- సదాశివపేట లో
# ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**సదాశివపేట,జూలై 20 (మన వార్త)** సదాశివపేట స్థానిక జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో దుర్గామాత బోనాల పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రిన్సిపల్ ప్రణీత రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్,సెక్రెటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి స్కూల్ టీచర్లు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# ప్రతి రైతుకు ఋణమాఫీ చేయాలి




**-సిపిఐ సమావేశంలో బోయిని అశోక్ డిమాండ్**

**శంకరపట్నం,జూలై 20(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్ కుమార్)** రుణమాఫీ కి రూపొందించిన నిబంధనలో గల అంశాలను సవరించాలని సిపిఐ నాయకులు ఉన్నారు.శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో సిపిఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరై మాట్లాడారు.రుణమాఫీ జరగని రైతులందరికీ రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఇప్పటికీ రుణమాఫీ జరగని రైతులు ఆందోళన చెందకూడదని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఆరు వారాలుగా ఉపాధి హామీ వేతనాలు చెల్లించడం లేదని గ్రామీణ ఉపాధి కూలీలు ఆవేదన చెందుతున్నారని,వెంటనే ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 25తేదీన కరీంనగర్లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు మండలంలోని ప్రతి గ్రామం నుండి కార్యదర్శులు,ప్రజాసంఘ, నాయకులు విధిగా హాజరు కావాలన్నారు.ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకొని గ్రామాల్లో కూడా సమావేశాలు పెట్టుకుని గ్రామ శాఖ నిర్మాణం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల అన్నింటిని అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలలతోపాటు ఇండ్లు,పెన్షన్స్, రేషన్ కార్డులు,వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.రానున్న బడ్జెట్ ఇందుకు నిదర్శనం అని అన్నారు.ఈ సమావేశంలో కన్నం సదానందం, పిట్టల తిరుపతి, జానపద దేవయ్య,పిట్టల రామస్వామి,గోదారి లక్ష్మణ్, మేకల రవి, ఎస్ వెంకటయ్య, డి రాజు, జయరాజు, ఏ అరవిందు,పి సంపత్,వెంకటయ్య, సిహెచ్ రవీందర్, ఎండి బాదుల్ల, టి రవి, ఒదయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ పాఠశాలలో వ్యాస పౌర్ణమి పర్వదినం

**-ప్రిన్సిపల్ హరిణ పవన్**



**గజ్వేల్ జూలై 20 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల గజ్వేల్లో నేడు వ్యాస పౌర్ణమి పర్వదినాన్ని విద్యార్థుల చేత ఘనంగా చేయించడం జరిగింది .అంతేకాకుండా గోరింటాకు వైశిష్యాన్ని తెలిపి చిన్నారుల చేతులకి గోరింటాకును అలంకరించడం వాటి యొక్క ప్రాముఖ్యతను తెలుపడం గురువు యొక్క ప్రాముఖ్యత రాను రాను తగ్గిపోతుంది. పూర్వకాలంలో గురువుకు ఉన్నటువంటి స్థానాన్ని నేటి కాలంలో గురువుకు ఆపాదించుకుంటే సినిమాలలో వచ్చినటువంటి కామెడీ సీన్స్ చూసి వాటి రకంగానే గురువు ఉంటాడు అనుకుంటూ పిల్లలు భ్రమలో పడిపోతున్నారు. అలా కాకుండా విజ్ఞానాన్ని పంచే భాండాగారం,భావితరాలకు మార్గదర్శకులను తయారు చేసే అద్భుతమైన శక్తివంతమైనటువంటి మహోన్నత వ్యక్తి గురువు కాబట్టి ఆ గురువును స్మరించుకోవడం అందునా వ్యాసమహర్షి పుట్టినరోజు ఈ పౌర్ణమిని వ్యాస పూర్ణిమ గా మనం తరతరాలుగా ఆనవాయితీగా జరుపుకుంటున్నామని ,ఇకపై కూడా జరుపుకోవాలనీ వీటన్నింటి యొక్క గొప్పతనాన్ని చిన్నారులకు తెలిపితే రేపటి భవిష్యత్తు బంగారు మయమవుతుందని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రిన్సిపల్ హరిణ పవన్ అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



**జహీరాబాద్, జులై 20 (మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాల భవనాలు శిథిలా వస్థకు చేరుకున్నాయని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జహిరాబాద్ ఏరియా కార్యదర్శి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాల లను పరిశీలించామని, కొన్ని పాఠశాల లలో టాయిలెట్స్ లేవని, కొన్ని శుభ్రంగా లేవని, గది గోడలు, పై కప్పులు శిథిలం అయ్యాయని దీనితో విధ్యార్థులు భయ భ్రాంతులకు గురి అవుతున్నారని మీడియాతో అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటని, వెంటనే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, భరత్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 2014లో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూపించాలిని ప్రభుత్వానికి డిమాండ్ సిపిఐ



**సదాశివపేట, జూలై 20 (మన వార్త )**
సదాశివపేట పట్టణంలో 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో అప్పటి సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి అధ్వర్యంలో సదాశివపేట పట్టణ ప్రజలకు దాదాపు 5500 మందికి పట్టాలు పంపిణీ చేశారు. వాటికి. వెంటనే పొజిషన్ చూపించలని సీపీఐ పట్టణ కార్యదర్శి పి వినోద రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. పట్టాలు పంపిణీచేసినకొద్దిరోజుల్లోనే ఎన్నికల్లో రావడం ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఇచ్చిన పట్టాలను టిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసింది దాదాపు 10 ఏళ్లనుంచిపేదవాడిసొంతింటికల కలగానే మిగిలిపోయింది. 2023 ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోవచ్చింది 2014లో ఇచ్చిన పట్టాలకు పొజిషన్ చూయించాలని సిపిఐ రాష్ట్ర ప్రభుత్వం న్ని డిమాండ్ చేస్తున్నాము ఎన్నో సంవత్సరల నుండి పేదవాడు సొంత ఇంటి స్థలం కోసం ఆశగా ఎదురుచూస్తున్న వారి కలలను మాజీ ఎమ్మెల్యే తూర్పు ప్రకాష్ రెడ్డి సహకారం చేయాలని సిపిఐ వారికి విజ్ఞప్తిచేస్తుందిఇంకాఈకార్యక్రమంలో శంకరప్పముస్తఫాయాకూబ్అలి దుర్గయ్య .పూలమ్మ రైమా బేగం .జ్యోతి .వెంకట్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ హర్షణీయం...



**-కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు భాజపాకు ,బారాసకు లేదు.**

**-జాక్ నియోజకవర్గ కన్వీనర్ కో-కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, మేకల వీరన్న యాదవ్...**

**హుస్నాబాద్ జులై 20(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** హుస్నాబాద్ పట్టణం రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ నిర్ణయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం సాహసోపేతమైన నిర్ణయమని ఈ నిర్ణయంతో రైతులకు ఎంతో ఊరట లభించిందని హుస్నాబాద్ నియోజకవర్గ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్ ) కన్వీనర్ కో కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మరియు మేకల వీరన్న యాదవ్ అన్నారు. హుస్నాబాద్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ భాజపా ప్రభుత్వాలు రైతుల ఉసురు తీసిందని కేంద్రంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి మోడీ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టి 700 మంది రైతుల ప్రాణాలు బలిగొన్న పాపం మోడీ ప్రభుత్వానికి దక్కిందని అదేవిధంగా గత గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక లక్ష రుణమాఫీ హామీ ఇచ్చి దాన్ని చెట్లు, గుట్టలకు మాత్రమే ఇచ్చిందని సాగు చేస్తున్న అసలైన రైతులు మోసపోయారని బడా రైతులకు మాత్రమే వత్తాసు పాడిన గత ప్రభుత్వం రైతులకు మోసం చేసి లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు దఫాలుగా విడుదల చేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన పరిస్థితి ఏర్పడిందని వారు అభిప్రాయపడ్డారు కానీ ఈరోజు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న నిర్ణయం చాలా అద్భుతంగా ఉందని రాష్ట్రంలో సాగు చేస్తున్న రైతుల వివరాలు సేకరించి వారి ఖాతాలోనే డబ్బు జమ చేయడం చాలా హర్షించదగ్గ విషయం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కోయ్యడ కొమురయ్య, చెప్యాల ప్రభాకర్, పొన్నాల ఫ్రాన్సిస్, వడ్డేపల్లి మల్లేశం,ఇల్లందుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హిస్టరీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీస్ అధికారులు



**జహీరాబాద్, జులై 20 (మన వార్త ప్రతినిధి):** రౌడీలు, కేడీలు, సస్పెక్ట్ లు సత్: ప్రవర్తన కలిగి ఉండాలని, అలా ఉన్నవారిపై ఉన్న హిస్టరీ షీట్ మూసి వేస్తామని జహీరాబాద్ సబ్ డివిజన్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ సబ్ డివిజన్ పరిదిలో ఉన్న సుమారు 200 మంది హిస్టరీ షీటర్లకు డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. నేరాలకు అలవాటు పడిన, కమ్యూనల్ అఫెండర్స్, ఎన్డిపిస్ కేసులో యాక్టివ్ నేరస్తుల హిస్టరీషీట్ ఓపెన్ చేయడానికి ప్రపోజల్ పంపాలని స్టేషన్ హౌస్ అధికారు (ఎస్ఐ) లకు సూచనలు చేశారు. గంజాయి పండించినా, అక్రమ రవాణా చేసినా, అమ్మినా ఎస్-న్యాబ్ 8712656777 కు పిర్యాదు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీలు, కేడిలు మరియు సస్పెక్ట్ లను చెక్ చేయాడానికి గత వారం రోజులుగా సబ్-డివిజన్ల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శనివారం జహీరాబాద్ సబ్-డివిజన్ పరిధిలో ఉన్న హిస్టరీ షీటర్లకు స్థానిక పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు కౌన్సిలింగ్ మరియు చెక్కింగ్ కార్యక్రమాన్ని డియస్పి రామ్ మోహన్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా, కుల మతాల మద్య విద్వేషాలు, గంజాయి పండించినా, అక్రమ రవాణా చేసినా, అమ్మిన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, నూతన చట్టాలైన బియన్ యస్ ప్రకారం కఠిన చర్యలున్నాయని, ఇద్దరు ముగ్గురు కలిసి నేరం చేసినట్లయితే ఆర్గనైజ్డ్ క్రైమ్ గా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజబోయిన రవి, రూరల్ ఇన్స్పెక్టర్ నయిమొద్దీన్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, సబ్- డివిజన్ ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రవర్తన ఉండాలి..




**కోహెడ జులై 20 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** సైబర్ నేరాల పట్ల మరియు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వాసర సతీష్ అన్నారు కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎసిపి మాట్లాడుతూ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగానికైనా ప్రైవేట్ ఉద్యోగానికైనా తప్పకుండా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ చాలా ముఖ్యమైనది.చిన్నచిన్న గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారుకమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# సిఐటీయులో చేసిన ట్రాలీ డ్రైవర్లు..



**జమ్మికుంట, జూలై 20( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండల పరిధిలోని ట్రాలి నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న 200 మంది ట్రాలీ రవాణా డ్రైవర్లు శనివారం సిఐటియు లో చేరారు. సిఐటియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## గాంధీ బాలికల పాఠశాలన ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**గంభీరావుపేట జూలై 20 మన వార్తా ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిల్లలతో మాట్లాడి వారికి కావలసిన వసతులను తెలుసుకొని వాష్రూమ్స్ వాటర్ సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు. విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి రైతు బంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు గడ్డం నరసయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి పరిష హనుమాన్లు పాపగారి రాజు గౌడ్ అంజిరెడ్డి బోయ నగర్ లింగంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కే కే రావు ను కలసిన సీనియర్ నాయకులు..



**జమ్మికుంట, జూలై 20( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన కె .కేశవరావు ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, మానకొండూరు మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్,బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య లు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

## మున్నూరుకాపు ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**గంభీరావుపేట,జూలై 20మన వార్త ప్రతినిధి** రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలో గంభీరావుపేట మండలం మున్నూరు కాపు సంఘం పటేల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారితో పాటు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ %ఎఎ% మహేందర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ ఘనస్వాగతం పలికారుఅనంతరం ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు

## ముద్దసాని దామోదర్ రెడ్డి జయంతి వేడుకలు



**శంకరపట్నం,జూలై 20(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి 68వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముద్దసాని దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో తనదైన ముద్ర వేశాడని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గోపి వీరమల్లు, గుర్రం శ్రీనివాస్ గౌడ్,గుర్రం నారాయణ,ఊకంటి మధుకర్ పాల్గొన్నారు.

## వేములవాడ అర్బన్ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీలో కి చేరిక..



**వేములవాడ, జూలై 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ అర్బన్ మండల రుద్రవరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు కసార్ల అరుణ్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు వారందరికీ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలి



**-బంగారు మైసమ్మ గుడి వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మేయర్ అజయ్ యాదవ్..**

**మేడిపల్లి, జూలై 20 (మన వార్త )** రానున్న బోనాల పండుగ సందర్భంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా బోడుప్పల్ లోని శ్రీ బంగారు మైసమ్మ గుడి వద్ద రోడ్ల మరమ్మత్తుల గురించి సంబంధిత అధికారులతో కలిసి సందర్శించిన బోడుప్పల్ మున్సిపాల్ కార్పొరేషన్ మేయర్ అజయ్ యాదవ్.వీరితో పాటు డిప్యూటి మేయర్ కొత్త శ్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్ చీరాల నర్సింహా తదితరులు ఉన్నారు.

## సఫాయి అప్నావో బిమారీ భగావో కార్యక్రమం ప్రారంభం



**-కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకుందాం**

**-మేయర్ జక్క వెంకట్ రెడ్డి..**

**మేడిపల్లి జూలై 20 (మన వార్త )**పరిశుభ్రమైన, వ్యాధి రహిత వాతావరణాన్ని కలిగి ఉండటానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "సఫాయి అప్నావో, బిమారీ భగావో' కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి శనివారం ప్రారంభించారు.స్వచ్ భారత్ మిషన్ (ఎస్బీఎం) ఫేజ్-2లో భాగంగా ముఖ్యంగా వర్షాకాలంలో మెరుగైన పారిశుధ్యం,పరిశుభ్రత, వ్యర్థాల సేకరణ కమ్యూనిటీ పబ్లిక్ టాయిలెట్లను క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మన ఇంటితో పాటు మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని తద్వారా సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ఉంటాయన్నారు.వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలపై పకడ్బందీ చర్యలు చేపట్టాలని డ్రైనేజి, నాలాలతో పాటు చెరువుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే పనులను చేపట్టాలని అధికారులకు,సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, రమణరెడ్డి, కైసర్, వెంకన్న, అనిల్, విట్టల్,దుర్గయ్య, యూసఫ్ అలీ,రామకృష్ణ రావు,పారిజాత,శ్యామ్రావు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రక్షాళనతో విశ్వనగరానికి మరింత శోభ: సీఎం రేవంత్ రెడ్డి.



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 21, (మనవార్త)** మురికికూపంగా మారిన మూసీని సుందరీకరణ చేయడంతో పాటు హైదరాబాద్ను విశ్వనగరంగా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ నగర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు విపత్తుల నిర్వహణకు హైడ్రా అనే సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గోపన్పల్లిలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఉమెన్ బైకర్స్ను అనుమతించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పారు.హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా మూసీ రివర్ఫ్రంట్ డెవలప్మెంట్కు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందుకోసం త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేసి లక్షా 50 వేల కోట్లతో పనులకు శ్రీకారం చుడతామని వివరించారు. రానున్న ఐదేళ్లలో ప్రపంచ నలుమూలలు పర్యాటకులు సందర్శించేలా మూసీ అభివృద్ధికి సంపూర్ణ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మూసీని చూడగానే ప్రజాప్రభుత్వం గుర్తొచ్చేలా తీర్చిదిద్దుతామని చెప్పారు.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి కి నిధులు కేటాయించండి



**-కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్**

**ఉప్పల్, జూలై 20, (మన వార్త )** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ గారిని కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. డివిజన్లోని చిలుక నగర్, బీరప్ప గడ్డ ప్రాంతంలో సీసీ రోడ్లు , చిలుక నగర్ గుట్టపై ఓపెన్ జిమ్ కొరకు, ప్రతి పార్కులో ఓపెన్ జిమ్ అలాగే చిన్నపిల్లల ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని, బ్యాంక్ కాలనీ పార్కు ప్రహరీ గోడ గేటును ఏర్పాటు చేయాలని, బీరప్ప గడ్డ ఏడు మోట్ల బావి, చిల్కానగర్ లో నీ బావిని శుభ్రపరచి చుట్టుపక్కల ప్రాంతం సుందరీకరణ చేయాలని కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ దశలవారుగా నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి



**-మహాసముద్రం గండిని సందర్శించిన అదనపు కలెక్టర్.**

**హుస్నాబాద్ జులై 20(మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని అమలవుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించేందుకు శనివారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ విస్తృతంగా పర్యటించారు అందులో భాగంగా హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ మహమ్మదాపూర్ ఉమ్మాపూర్ తదితర గ్రామాల్లో అమలవుతున్న కుట్టుమిషన్ల శిక్షణ శిబిరాలను మరియు నర్సరీ మొక్కలను పెంచుతున్న తీరును ఆమె పరిశీలించారు అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మహమదాపూర్ గుట్ట ప్రాంతంలో ఉన్న మహాసముద్రం గండిని పర్యాటక ప్రాంతంగా గుర్తిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే అయితే శనివారం అదనపు కలెక్టర్ అధికారులతో మరియు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మహాసముద్రం ప్రాంత పరిసరాలను ఆమె పరిశీలించారు పర్యాటక ప్రాంతంకు కావాల్సిన విది విధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## నంగునూరి సత్యనారాయణకు ఘన సన్మానం



**గజ్వేల్ జులై 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ కు గజ్వేల్ కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఆధ్వర్యంలో నంగునూరి సత్యనారాయణకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ నంగునూరి సత్యనారాయణ విదేశీ పర్యటన చేస్తున్న సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలకడం జరిగిందని నంగునూరు సత్యనారాయణ సమాజ సేవలో తన వంతు కృషి చేస్తూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నంగునూరు సత్యనారాయణ క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి రావాలని కోరుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,లయన్ దొంతుల సత్యనారాయణ, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కొమురవెల్లి సంపత్,నాయకులు నంగునూరి విజయ్ చకిలం సంపత్,కైలాస ప్రశాంత్,ఉమేష్, సిద్దేశ్వర్, నంగునూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులు తన తలుపు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యపు ప్రచారానికే పరిమితం : వంటేరు ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ జూలై 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఆంక్షలతో చేస్తున్న రుణమాఫీ చూస్తూ ఉంటే అత్త సొమ్మును అల్లుడు దానం చేసే విధంగా ఉందని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఎద్దేవా చేశారు. గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఏకకాలంలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు 39 లక్షల మందికి రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉండగా కేవలం 11 లక్షల మందిని మాత్రమే ఎంపిక చేయడం చాలా దారుణం అన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యపు ప్రచారాలకే పరిమితమవుతుందన్నారు. రుణమాఫీ కానీ రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు, రైతులు రుణమాఫీ కాక బ్యాంకర్ల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తూ ఉంటే చాలా బాధ వేస్తుందన్నారు, వానాకాలంలో రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. వానాకాలంలో రైతులు నారుమడ్లతో పెట్టుబడి సహాయం గురించి ఎదురు చూస్తున్నారన్నారు. అది వేయడం చేతకాక రైతుబంధు నిధులను రుణమాఫీ పేరిట వేస్తూ ఏదో ఘనకార్యం చేస్తున్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌలు రైతులకు రైతులకు ప్రతి ఎకరానికి 15000 చొప్పున రైతు బంధు సొమ్మును వెంటనే జమ వెంటనే ప్రతి ఒక్క రైతు ఖాతాలో జమ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద ప్రతి 15000 రూపాయలు ఇవ్వాలని, కౌలు రైతులకు రూపాయలు పన్నెండు వేలు ఇవ్వాలని, రైతులకు 24 గంటల ఉచిత నాణ్యత మైన కరెంటు అందించాలని, రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## రైతుల కన్నీళ్లను చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతు బందు లేదు కాని మాటలు మాత్రం బోలెడు**

**-కన్నూర్ మాజీ సర్పంచ్ పుల్లూరి రాం చందర్ రావు**



**కమలాపూర్ జులై 20(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** బీఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు రైతన్న లకు పెట్టుబడి సహాయం గా రైతు బందు ఇచ్చిన ఘనత కేసిఆర్ దని కమలాపూర్ సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు కన్నూర్ మాజీ సర్పంచ్ పుల్లూరి రాంచందర్ రావు అన్నారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఋణ మాఫీ అని చెప్పి రైతులను మభ్య పెడుతుందే తప్ప పూర్తిగా ఋణ మాఫీ చెయ్యలేదని చాలా మంది లక్ష రూపాయల లోపు ఋణాలు తీసుకున్న రైతుల పేర్లు లీస్ట్ లో లేవని గగ్గోలు పెడుతున్నారని ఒకే సారి అందరివీ ఋణాలు మాఫీ చేస్తానని చెప్పి రైతులను ఇలా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని అయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడు రైతులు పెట్టుబడి సాయం కోసం ఎవరి దగ్గరకు వెళ్లకుండా కేసిఆర్ ప్రతీ సీజనుకు రైతుల అకౌంట్ల లో రైతు బందు వేసే వారని ఆయన అన్నారు. అప్పుడు రైతు కళ్ళల్లో ఆనందం ఉంటే ఇప్పుడు రైతుల కళ్ళల్లో కన్నీళ్లే మిగిలాయాని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్దే ఉంటే రాష్ట్రంలో ఉన్న ప్రతీ రైతు యొక్క ఋణాలు మాఫీ చేసి ఎదావిధిగా రైతు బందు వేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతే గాని ఋణాలు మాఫీ అని చెప్పి రైతులకు కల్లి బొల్లి మాటలు చెప్పి రైతు బందు వేయకుండా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అవేశానికి గురి కావలసి వస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు